నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్ర
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం జూన్ 13 2025

suryachitramagazine@gmail.com





# కూటమి..కూటమే
# వార్.. వారే?

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జూన్ 13 2025






# కూటమి..కూటమే వార్.. వారే?

**తమ్ముడు తమ్ముడే.. పేకాట పేకాటే అనే సామెత ఊరికే రాలేదు. ఎందుకంటే ఈ విషయం చాలా మందికి రిపీట్ అవుతా ఉంటది. పవన్‌కళ్యాణ్, బాలకృష్ణ విషయంలో కూడా ఇదే విషయం రిపీట్ అయింది. అదేమిటంటే... కూటమిలో కలిసి ప్రయాణం చేస్తున్నప్పటికీ ఈ ఇద్దరు హీరోలు, బాక్సాఫీస్ బరిలో మాత్రం నువ్వెంత అంటే నువ్వెంత అన్నట్లు తలపడ్డానికి సిద్ధమవుతున్నారు.**

తాజాగా అఖండ-2 టీజర్ రిలీజైంది. సెప్టెంబర్25న సినిమా రిలీజ్ అంటూ అందులో స్పష్టంగా ప్రకటించారు. ఇదే తేదీకి ఓజీ సినిమాను విడుదల చేస్తామని గతంలోనే ఆ సినిమా యూనిట్ ప్రకటించింది. దీంతో ఈసారి బాక్సాఫీర్ వార్ తప్పేటట్టు లేదు. పవన్ తన పార్ట్ షూటింగ్ పూర్తి చేశారు. మరో 4-5 రోజులు ప్యాచ్ వర్క్ పూర్తిచేస్తే టోటల్ షూటింగ్ పూర్తవుతుంది. అయితే అటు అఖండ2 కూడా అంతే వేగంగా ముస్తామవుతోంది. సో.. ఈ రెండు సినిమాల్లో ఏదీ వెనక్కు తగ్గుతుందో చూడాలి. ఏదీ వెనక్కు తగ్గకపోతే కూటమి నేతల వార్ పక్కా.

ఇక వీళ్ళలో ఎవరు వెనక్కి తగ్గినా ఫ్యాన్స్‌తో ఇబ్బందులు ఎదుర్కోవలసి ఉంటుంది. దాంతో పోరు వివాదాలు మొదలవుతాయి.

3వ పేజీలో...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
## చిత్ర
శుక్రవారం జూన్ 13 2025



2వపేజీ తరువాయి...

మెగా, నందమూరి బాక్సాఫీస్ క్లాష్ కొత్తేమీ కాదు. దశాబ్దాల నుంచి చూస్తున్నదే. ఈ సంక్రాంతికి కూడా మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ మూవీ గేమ్ చేంజర్, నందమూరి బాలకృష్ణ సినిమా డాకు మహారాజ్ పోటీ పడ్డాయి. అంతకుముందు చిరు సినిమా వాల్తేరు వీరయ్య, బాలయ్య చిత్రం వీరసింహారెడ్డి ఢీకొట్టాయి. గతంలో ఇంకా మరెన్నో సందర్భాల్లో మెగా, నందమూరి బాక్సాఫీస్ పోరును చూశాం. కానీ ఈ ఏడాది దసరాకు మరోసారి పోరు తప్పేలా లేదు. కానీ ఇప్పటిదాకా జరిగిన క్లాష్‌లు వేరు. ఈ పోరు వేరు. ఇప్పటికే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సినిమా ఓజీకి సెప్టెంబరు 25న రిలీజ్ డేట్‌గా ఎంచుకున్నారు. పవన్ సినిమా వస్తోందంటే.. అంతకుముందే ఆ డేట్‌కు ఫిక్సయిన బాలయ్య చిత్రం అఖండ-2 రాదనే అనుకున్నారంతా. కానీ లేటెస్ట్‌గా రిలీజ్ చేసిన టీజర్లో సేమ్ డేట్ వేశారు. పక్కాగా సినిమా ఆ రోజే రాబోతోందని తేల్చేశారు.

కానీ ప్రస్తుత పరిస్థితుల్లో బాలయ్య, పవన్ మధ్య పోరును చూడాలని వారి అభిమానులు కోరుకోవట్లేదు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం, జనసేనలతో కూడిన కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది. గతంలో పరిస్థితులు ఎలా ఉన్నప్పటికీ బాలయ్య, పవన్ మధ్య ప్రస్తుతం మంచి సంబంధాలున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఈ ఇద్దరు హీరోలు బాక్సాఫీస్ దగ్గర తలపడితే బాగుండదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సినిమాల కారణంగా ఇరువురి అభిమానుల మధ్య కలహాలు మొదలై.. సోషల్ మీడియాలో ఫ్యాన్ వార్స్ తీవ్రమవుతాయేమ అనే అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఈ రోజుల్లో అభిమానులు.. అవతలి హీరోల మీద సోషల్ మీడియాలో విషం చిమ్మడం పెరిగిపోతోంది. సంక్రాంతి టైంలోనూ అదే జరిగింది. తమ హీరో సినిమా బాగా ఆడాలని అనుకోవడం కంటే.. అవతలి హీరో సినిమా నాశనమైపోవాలని కోరుకునే వాళ్లే ఎక్కువైపోయారు. ఇందుకోసం పనిగట్టుకుని విష ప్రచారాలు చేసుకుంటున్నారు. తద్వారా అభిమానుల మధ్య వైరం పెరిగిపోతోంది. ఒకేసారి ఇద్దరు స్టార్ హీరోల సినిమాలు రిలీజైనపుడు ఈ పరిస్థితి ఎక్కువగా ఉంటోంది. ఈ నేపథ్యంలో దసరాకు ఇద్దరు హీరోల్లో ఒకరు తగ్గి వేరే డేట్ చూసుకుంటే మంచిదేమో అన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇక సోషల్ మీడియా అంతా ఇదే హాట్ టాపిక్ అవుతుంది. దీంతో వారికి ఇదొక టాపిక్ అయితే చూసే వారికి మాత్రం ఫుల్ కామెడీగా మారుతుంది.




మెగా, నందమూరి బాక్సాఫీస్ క్లాష్ కొత్తేమీ కాదు. దశాబ్దాల నుంచి చూస్తున్నదే. ఈ సంక్రాంతికి కూడా మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ మూవీ గేమ్ చేంజర్, నందమూరి బాలకృష్ణ సినిమా డాకు మహారాజ్ పోటీ పడ్డాయి. అంతకుముందు చిరు సినిమా వాల్తేరు వీరయ్య, బాలయ్య చిత్రం వీరసింహారెడ్డి ఢీకొట్టాయి. గతంలో ఇంకా మరెన్నో సందర్భాల్లో మెగా, నందమూరి బాక్సాఫీస్ పోరును చూశాం.




నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జూన్ 13 2025


# ఈ వారం ఓటీటీలోకి రానున్న క్రేజీ సినిమాలివే!

**రీసెంట్ గా జియో హాట్‌స్టార్ లో స్ట్రీమింగ్ కు వచ్చిన టూరిస్ట్ ఫ్యామిలీ సినిమాతో సౌత్ ఇండియన్ ఓటీటీ ఆడియన్స్ అద్భుతమైన అనుభవాన్ని పొందారు. ఇప్పుడు జూన్ రెండో వారంలో మరికొన్ని క్రేజీ సినిమాలు ఓటీటీలోకి రాబోతున్నాయి. మరి ఈ వారం ఏయే సినిమాలు రాబోతున్నాయో, వాటి టైటిల్స్ ఏంటనేది తెలుసుకుందాం. ముందుగా వెంకటేష్ దగ్గుబాటి, రానా దగ్గుబాటి కలిసి చేసిన రానా నాయుడు సెకండ్ సీజన్ జూన్ 13 నుంచి నెట్‌ఫ్లిక్స్ లో ప్రసారం కానుంది. వీరిద్దరి కలయికలో వచ్చిన మొదటి సీజన్ మంచి హిట్ గా నిలిచింది.**

రానా నాయుడులో వెంకటేష్ క్యారెక్టర్, అతని భాషపై కొన్ని కంప్లైంట్స్ ఉన్నప్పటికీ ఆ సిరీస్ ను మాత్రం ఆడియన్స్ బాగానే ఆదరించారు. ఇప్పుడు దానికి సీక్వెల్ గా రానా నాయుడు సీజన్2 రిలీజ్ కు రెడీ అయింది. రానా నాయుడు విషయంలో వచ్చిన కంప్లైంట్స్ ను దృష్టిలో పెట్టుకుని రానా నాయుడు2 విషయంలో మేకర్స్ చాలా జాగ్రత్తలు తీసుకుని మరీ ఈ సీజన్ ను రూపొందించారు. ఇక స్టార్ హీరోయిన్ సమంత నిర్మాతగా మారి నిర్మించిన మొదటి సినిమా శుభం.










టీజర్ తోనే మంచి హార్రర్ కామెడీగా నిలుస్తుందనే హామీ ఇచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మాత్రం అనుకున్న సక్సెస్ ను అందుకోలేకపోయింది. ఇప్పుడు జూన్ 14న జియో హాట్‌స్టార్ లో శుభం ఓటీటీ అరంగేట్రం చేయడానికి రెడీ అవుతోంది. స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ లో వచ్చిన అలప్పుజ జింఖానా సినిమా మంచి టీనేజ్ డ్రామాగా నిలిచింది. థియేటర్లలో రిలీజైనప్పుడు కూడా ఈ సినిమాకు మంచి రివ్యూలొచ్చాయి. ఇప్పుడు జూన్ 13 నుంచి అలప్పుజ జింఖానా సోనీ లివ్ లో ప్రసారం కానుంది. మలయాళ టైటిల్ తో వస్తున్న మరో సినిమా పదక్కలం. టాలెంటెడ్ యాక్టర్ సూరజ్ వెంజరమూడు ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమా జూన్ 10 నుంచి జియో హాట్‌స్టార్ లో ప్రసారం కానుంది. అల్లరి నరేష్ హీరోగా వచ్చిన ఆ ఒక్కటి అడక్కు అనే కామెడీ సినిమా కూడా ఈ వారం ఓటీటీ లోకి రానుంది. బాక్సాఫీస్ వద్ద పెద్దగా ఆకట్టుకోని ఈ సినిమా థియేటర్లలోకి వచ్చి చాలా నెలలవుతుంది. ఇప్పుడు ఇన్ని నెలల తర్వాత ఆ ఒక్కటి అడక్కు సినిమా చాలా ఆలస్యంగా ఓటీటీలోకి వస్తోంది. జూన్ 12 నుంచి ఈటీవీ విన్ లో ఈ సినిమా స్ట్రీమింగ్ కానుంది.

## ఓటీటీ ప్లాట్ ఫామ్స్ బ్లాక్ మెయిల్

కరోనా తరువాత ఓటీటీ ప్లాట్ ఫామ్‌ల క్రేజ్ తారా స్థాయికి చేరింది. కరోనా భయాల నేపథ్యంలో ప్రేక్షకులని వినోద పరిశ్రమ నుంచి డైవర్ట్ కానివ్వ కూడదని ఓటీటీ ప్లాట్ ఫామ్‌లు రంగంలోకి దిగడం తెలిసిందే. ఆ తరువాత చాలా వరకు ప్రేక్షకులు థియేటర్లకు రావడం మానేసి ఓటీటీలకు ఎడిక్ట్ అయిపోయారు. దీంతో చాలా వరకు సింగిల్ థియేటర్లు మూతపడటం మొదలైంది. ఇదిలా ఉంటే ఓటీటీ ప్లాట్ ఫామ్‌లపై గత కొంత కాలంగా ఓ వార్త చక్కర్లు కొడుతోంది. ఓటీటీ ప్లాట్ ఫామ్స్ నిర్మాతలని బ్లాక్ మెయిల్ చేస్తున్నాయని, దాని వల్లే నిర్మాతలు తమ సినిమాలని అనుకున్న సమయంలో రిలీజ్ చేయలేకపోతు న్నారని, ఓటీటీలు చెప్పిన టైమ్‌లోనే సినిమాలని రిలీజ్ చేస్తున్నారనే విమర్శలు చాలా కాలంగా వినిపిస్తున్నాయి. ఈ విమర్శలపై తాజాగా నిర్మాత సునీల్ నారంగ్ క్లారిటీ ఇస్తూ సంచలన విషయాల్ని బయటపెట్టారు. తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్ష పదవికి 24 గంటల్లో రాజీనామా చేసి చర్చనీయాంశంగా మారిన ఆయన తాజాగా ఓటీ టీలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను నిర్మించిన తాజా చిత్రం 'కుబేర'. ధనుష్ హీరోగా నటించిన ఈ మూవీకి శేఖర్ కమ్ముల దర్శకత్వం వహించారు. కింగ్ నాగార్జున కీలక పాత్రలో నటించిన ఈ మూవీ జూన్ 20న పాన్ ఇండియా సినిమాగా రిలీజ్ అవుతోంది. అయితే ఈ సినిమాని ఇప్పుడున్న సిట్యుయేషన్ లో రెండు వారలు టైం తీసుకొని సునీల్ నారంగ్ జూలైలో రిలీజ్ చేయాలని అనుకున్నారట దీనికి ఓటీటీ ప్లాట్ ఫామ్ అంగీకరించలేదట. జూన్ 20న విడుదల చేయాలనే హామీతో అమెజాన్ ప్రైమ్ వీడియో ఒప్పందం కుదుర్చు కుందట. నిర్మాత చెప్పిన దానికి వారు అంగీకరించలేదని, ఒక వేళ తాము చేసుకున్న ఒప్పందాన్ని మీరి జూలైలో రిలీజ్ చేస్తే రూ.10 కోట్లు నష్టపోవాల్సి వస్తుందని సదరు ఓటీటీ వర్గాలు సునీల్ నారంగ్‌కి చెప్పాయట. దీంతో చేసేది లేక జూన్ 20న రిలీజ్ చేస్తున్నట్టు తెలిపారు.

నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం



**ప్రతి ఇంట్లో ఆస్తుల గురించి కొట్లాటలు కామన్. అయితే ఇవి సెలబ్రెటీల ఇళ్లలో ఇంకాస్త ఎక్కువే కాకపోతే కొన్ని గుట్టుగా ఉంటే మరికొన్ని బయటకు వస్తుంటాయి. అన్నదమ్ముల మధ్య లేదా అక్కా చెల్లెళ్ల మధ్య కూడా ఇలాంటి గొడవలు రెగ్యులర్ గా చూస్తున్నాం. బాలీవుడ్ బిగ్ బి అమితాబ్ బచ్చన్ ఇంట్లోను ఇలాంటి ఒక గొడవ ఉందని చాలా కాలం క్రితం ప్రచారమైంది. ఆస్తిని కూతురికి కొడుకుతో సమానంగా పంచి ఇచ్చేస్తుంటే అది కోడలు ఐశ్వర్యారాయ్ కి నచ్చలేదని అలాగే ఆడపడుచుతో ఐష్ కి అస్సలు సరిపడటం లేదని కథనాలొచ్చాయి. అమితాబ్ - జయా బచ్చన్ దంపతులు తమ కూతురు కొడుకు ఇద్దరినీ సమానంగా పెంచారు.**

చనిపోతే నా దగ్గర ఉన్న కొద్ది మొత్తాన్ని నా కొడుకు- కూతురు ఇద్దరికీ సమానంగా పంచేస్తాను అని అన్నారు. ఇందులో ఎటువంటి తేడా ఉండదు... జయ–నేను కొన్ని సంవత్సరాల క్రితం నిర్ణయించుకున్నాము అని అన్నారు. అంతేకాదు ఆడ పిల్ల అంటే వేరొకరి సంపద అని అంటారు. భర్త ఇంటికి వెళుతుంది, కానీ నా దృష్టిలో నా కుమార్తె, ఆమెకు అభిషేక్ లాగా సమాన హక్కులు ఉన్నాయి.. అని అన్నారు. అమితాబ్ , అతడి

# కొడుక్కు కాదు.. మొత్తం కూతురికే?

ఏ విషయంలోను వివక్ష చూపలేదు. ఇప్పుడు ఆస్తుల పంపకం విషయంలోను వారు వివక్ష చూపడానికి సిద్ధంగా లేరు. అమితాబ్ – జయా బచ్చన్ ఇద్దరికీ ఆ ఇద్దరూ రెండు కళ్లు. బిగ్ బి ఒక పాత ఇంటర్వ్యూలో తన ఆస్తికి ఎవరు అర్హులు అని ప్రశ్నించారు. నేను కుటుంబ ఆస్తుల విలువ సుమారు 1600 కోట్లు. బిగ్ బి తన కుమార్తె శ్వేతకు తన పాత బంగ్లాను బహుమతిగా ఇచ్చారని కథనాలొచ్చాయి. అమితాబ్ బంగళా ప్రతీక్ష నేడు రూ. 50 కోట్ల విలువైనది. ముంబైలో ఆయనకు ఇంకా చాలా ఆస్తులు ఉన్నాయి.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జూన్ 13 2025





# బర్త్‌డే స్పెషల్



తొట్టెంపూడి గోపీచంద్ తెలుగు సిని నటుడు, టి. కృష్ణ వారసుడిగా తెలుగు సినిమాకు పరిచయం అయిన గోపి చంద్ పుట్టుక, బాల్యం, ప్రాథమిక విద్య మద్రాస్ లో కొనసాగింది. ఎనిమిది సంవత్సరాల వయసులోనే తండ్రిని కోల్పోయిన గోపి పై చదువులకోసం రష్యా వెళ్ళాడు. మొదట్లో నటన మీద పెద్దగా ఆసక్తి చూపని గోపిచంద్ సమాజంలో పేరుకుపోయిన సమస్యలను ఇతివృత్తంగా తీసుకుని విప్లవాత్మక చిత్రాలను రూపొందించడంలో దిట్టగా పేరు తెచ్చుకున్నన్నాడు. జూన్12న గోపీచంద్ పుట్టినరోజు ఈ సందర్భంగా  ఆయన గురించి ఓ స్పెషల్...

తమ సొంత బ్యానర్ ఈతరం ఫిల్మ్స్ పై 2001లో 'తొలివలపు' చిత్రంతో హీరోగా పరిచయమం అయ్యాడు. ఆ సినిమా పరాజయం పాలవడంతో నిరాస చెందారు. కానీ గోపి లోని టాలెంట్ ను గుర్తించిన తేజ తన జయం సినిమాలో 'విలన్ గా ఆవకాశం ఇచ్చి గోపిని ప్రోత్సహించాడు. జయంలో అద్భుత నటనతో ప్రేక్షకులకు దగ్గరయ్యాడు. తరవాత చేసిన 'నిజం', 'వర్షం' వైవిధ్యంగా నటించి ఆడియన్స్ ను మెప్పించాడు. అదే సమయంలో సొంత బ్యానర్ లో 'యజ్ఞం' సినిమాతో తిరిగి హీరోగా రి- ఎంట్రీ ఇచ్చాడు.

యజ్ఞం హిట్ అవడంతో గోపి హీరోగా స్థిరపడ్డాడు. నటనలో ప్రవేశించే ముందు ఒక సంవత్సరం పాటు నేర్చుకున్న డైలాగ్ మాడ్యులేషన్ కోర్స్ నటుడి గా మారిన తరవాత గోపీచంద్ కు పెద్ద ప్లస్ అయ్యింది. మంచి ఎత్తుతో, దృఢమైన దేహ దారుఢ్యంతో, చురుకైన చూపులతో. స్పష్టమైన డైలాగులతో ఒక యాక్షన్ హీరోకి ఉండవలసిన అన్ని లక్షణాలు ఉన్న గోపిచంద్ ఆనతి కాలంలోనే తెలుగు సినిమాలలో తన కంటూ ఒక ప్రత్యేకతను ఏర్పరుచుకున్నాడు. యజ్ఞం తరవాత 'రణం' , 'లక్ష్యం' 'సౌర్యం' వంటి చిత్రాల విజయంతో మాస్ ప్రేక్షకులను అలరించి యాక్షన్ హీరోగా స్థిరపడ్డాడు.

బాలయ్య బాబుకు సరిలేరు మరెవ్వరూ,ఆయన ఒక బోళా మనిషి, బాక్సాఫీస్ బోనంజ, ఆయన నటించిన సమరసంహారెడ్డి,నరసింహనాయుడు,లెజెండ్,సింహ, అఖండ,భగవత్ కేసరి,వీరసింహారెడ్డి,డాకు మహారాజ్ వంటి సూపర్,డూపర్,బంపర్ హిట్ సినిమాలు బాక్సాఫీస్ ను షేక్ చేశాయి ఒక ఊపును ఊపాయి అనే మాట సత్యదూరం కాదు.ఒక విధంగా చెప్పాలంటే నందమూరి బాలయ్య బాబు గారు అంటేనే ఆయన ప్రత్యర్థులకు సింహాస్వప్నం,తొడ గొట్టి మరీ తన శత్రువులకు సవాల్ విసరడం ఆయన నైజం.ఆయన సినిమా రంగంలో గాని, రాజకీయరంగంలో గాని, సేవా రంగంలో గాని ఓ నిప్పు లాంటి మనిషి.వాస్తవానికి స్వతహాగా బాలయ్య బాబు ఆవేశపరుడు కానీ ఆయన మనస్సు వెన్న,నమ్మినవారికి నమ్మినంత మహాదేవ అన్నట్లు నీతి న్యాయానికి కట్టుబడే మనిషి,అన్యాయం పై,నమ్మకద్రోహంపై కొరడా గుళిపిస్తాడు,సమర శంఖం పూరిస్తాడు.ముఖ్యంగా ఆయన సినిమా కెరీర్ లో భార్గవ్ ఆర్ట్స్ అధినేత ఎస్.గోపాల్ రెడ్డి,దర్శకుడు కోడిరామకృష్ణతో ప్రత్యేక అనుబంధం వుంది. ఎందుకంటే వీరిరువురి కాంబినేషన్ లో వచ్చిన ముద్దుల మావయ్య,ముద్దుల కృష్ణయ్య, మువ్వగోపాలుడు,మంగమ్మ గారి మనవడు వంటి అల్ టైం సూపర్ హిట్ చిత్రాలను బాక్సాఫీస్ బోనంజగా అభిమానులతో పిలువబడే బాలయ్య బాబు తన ఖాతా లో వేసుకున్నాడు అనే విషయం మనందరికీ విదితమే.



ఏదిఏమైనా ప్రస్తుత టాలీవుడ్ తెలుగు సినిమా రంగంలో వున్న గొప్ప నటులలో తాను కూడా ఒక గొప్ప ప్రతిభాసామర్థ్యాలు మెండుగా గల నటుడిగా పేరు తెచ్చుకున్నాడు,అనంత కీర్తి, ప్రతిష్టలను తన సొంతం చేసుకున్నాడు,తనకంటూ ఒక ప్రత్యేక ఇమేజ్ ను సృష్టించుకున్నాడు ఈ యువరత్న నందమూరి బాలకృష్ణ గారు.తన తండ్రి గారైన మహా నటుడు,కళాప్రపూర్ణ,మాజీ నేషనల్ ఫ్రంట్ చైర్మన్,దివంగత మాజీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నందమూరి తారకరామారావు గారి అడుగు జాడల్లో నడుస్తూ అటు సినిమా రంగం,ఇటు రాజకీయ రంగంలో తన తండ్రి గారి వారసత్వాన్ని పుణికిపుచ్చుకొని ఈ రెండు రంగాలపై జోడు గుర్రాల మాదిరి సవారీ చేస్తూ ఈ రెండు రంగాలలో సైతం విశేషంగా రాణిస్తూ ఇటు తనను అభిమానించే అభిమానులకు,అటు తన సొంత నియోజకవర్గమైన హిందూపూర్ నియోజకవర్గ

# బాక్సాఫీస్ బోనంజ బాలయ్య బాబుకు సరిలేరు మరెవ్వరూ!

ప్రజలకు సరి అయిన న్యాయం చేస్తుండటమే కాదు,సామాజిక రంగంలో సైతం ఒక చెయ్యి వేసి,కాలుమోపి తన తల్లి గారైన నందమూరి బసవతారకం గారి పేరిట బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ను సైతం స్థాపించి అందులో సరసమైన ధరకు నిపుణులు అయిన డాక్టర్ల చేత ప్రపంచ స్థాయి క్యాన్సర్ చికిత్సను కాన్సర్ రోగులకు అందిస్తూ,సామాజిక సేవలో భాగంగా ఆ కాన్సర్ హాస్పిటల్ కు సీఈఓగా సైతం బాలయ్య బాబు అత్యంత సమర్థవంతమైన రీతిలో సేవలు అందిస్తూ సేవాగుణంలో సైతం ఒక గొప్ప మనస్సున్న వ్యక్తిగా అందరి చేత శెభాష్ అనిపించుకుంటున్న ఓ నిజమైన సేవాతత్పరుడు అయిన నందమూరి బాలయ్య గారి జన్మదినం జూన్ 10.ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకొని నందమూరి నట సింహం బాలయ్య బాబుగారికి మనమంతా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేద్దాం.జయ జయహో యువరత్న నందమూరి అందగాడు బాలయ్య బాబు! హ్యాట్సాఫ్ టూ బాలయ్య బాబు!

- బుగ్గన మధుసూదనరెడ్డి,(9000369660)

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర



విజయభాను అనే పేరుతో ఒక నటీమణి ఉండేవారని, తెలుగు సినిమా రంగంలో విజయపతాకం ఎగురవేయడమే కాకుండా... తమిళ, కన్నడ, హిందీ భాషల్లోనూ నటించి మెప్పించారని ఈతరం వారికి తెలియకపోవచ్చు. కానీ 70వ దశకంలో ఒక వెలుగు వెలిగి అప్పటి అగ్ర కథానాయకులందరి సినిమాల్లోనూ నటించారు విజయభాను. ముఖ్యంగా అప్పట్లో "రాజబాబు – విజయభాను" జంటకు ఒక రేంజ్ లో క్రేజ్ ఉండేదని చెబుతారు!!





కేవలం పదేళ్ల వ్యవధిలోనే వందకు పైగా సినిమాలు చేసి... "విజయభానా మజాకా" అనిపించుకుని... తెలుగులోనే కాకుండా తమిళ, కన్నడ, హిందీ భాషల్లోనూ నటించి.. అప్పట్లోనే "పాన్ ఇండియా పాపులర్ యాక్ట్రెస్"గా పేరు గడించిన విజయభాను... ఇటీవల ఇండియాకు వచ్చి... తిరిగి అమెరికాకు వెళ్లకుండా... తిరిగి రాని లోకాలకు తరలిపోయారు. ఆమె వయసు 68.. ఆమె

# ప్రసిద్ధ నృత్యకళాకారిణి

## అమెరికాలో స్థిరపడిన నిన్నటి మేటి నటీమణి "విజయభాను" ఇకలేరు!!

ఏకైక కుమార్తె అమెరికాలోని ఓ ప్రఖ్యాత విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ గా పని చేస్తున్నారు. అనంతపురం విజయభాను స్వస్థలం. అయితే ఆమె పుట్టింది, పెరిగింది, పేరు తెచ్చుకుంది చెన్నైలోనే!!

కెరీర్ పీక్స్ లో ఉండగానే ఓ అమెరికన్ తో పీకల్లోతు ప్రేమలో పడిపోయి... కెరీర్ తో పాటు ఇండియానూ విడిచిపెట్టి అమెరికాలోని లాస్ ఏంజెల్స్ లో స్థిరపడిపోయారు విజయభాను. స్వతహా నాట్యకారిణి కావడంతోపాటు..."నాట్యమయూరి"

(మిగతా 9వ పేజీలో)

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జూన్ 13 2025



(8వ పేజీ తరువాయి) బిరుదాంకితురాలైన విజయభాను...లాస్ ఏంజెల్స్ లో "శ్రీ శక్తి శారదా నృత్యనికేతన్" పేరుతో నృత్య కళాశాల స్థాపించి, వేలాది మందికి తర్ఫీదు ఇచ్చారు. మన భారతీయ నాట్యకళలైన "భరతనాట్యం, కూచిపూడి, కథక్, కథాకేళి" వంటి అన్ని నృత్యరీతులలోనూ నిష్ణాతురాలైన విజయభాను ప్రపంచవ్యాప్తంగా లెక్కకుమిక్కిలిగా నాట్య ప్రదర్శనలు ఇచ్చి ఉండడం విశేషం. మన తెలుగు సినిమా రంగం నుంచి అమెరికాలోని లాస్ ఏంజిల్స్ ఎవరు వెళ్లినా... విజయ భాను ఎంతో ఆత్మీయంగా ఆతిధ్యమిచ్చేవారు!!

అమెరికా కోడలుగా మారి, అక్కడే స్థిరపడినప్పటికీ... భారతీయ మూలాలు ఎన్నడూ మరువని ఈ భరతమాత ముద్దుబిడ్డ... అనంతపురంలో ఆమె మాతృమూర్తి కట్టించిన "శివ నారాయణ పంచముఖ ఆంజనేయ దేవాలయం" అభివృద్ధికి ఇతోధికంగా సాయం చేశారు. సేవాదృక్పథం, మానవతావాదం మెండుగా కలిగిన ఈ "అనంతపురం ఆడపడుచు" తన సహాయం కోరి వచ్చిన వందలాది మంది జీవితాల్లో వెలుగులు నింపారు.

గత నెలలో ఇండియా పర్యటనకు వచ్చి, చెన్నైలోని తన ఇంటిని చూసుకునెందుకు వెళ్లిన విజయభాను... ఎండ వేడి తట్టుకోలేక వడదెబ్బకు లోనై... అర్ధాంతరంగా అశువులు బాశారు. "తన ఇంట్లో చనిపోవడం కోసమే ఆమె పనిగట్టుకుని అమెరికా నుంచి ఇండియా వచ్చారా...?" అనిపించేలా.. ఎక్కడైతే ఆమె ఒంటరిపోరాటంతో ఒక నటిగా, విరాజిల్లారో... అక్కడే మృత్యువు ఒడిలో ఒంటరిగా ఒదిగిపోయారు!!

చిరంజీవి, కమల్ హాసన్, జయసుధలతో కె. బాలచందర్ తెరక్కించిన దృశ్యకావ్యం "ఇది కథ కాదు" చిత్రలో కీలక పాత్ర పోషించి ప్రేక్షకుల మనసు దోచుకున్న విజయభాను... ఆ చిత్రంలో కనబరిచిన అత్యుత్తమ నటనకు "ఉత్తమ సహాయ నటి"గా నంది పురస్కారం అందుకున్నారు. నాటి ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి చేతుల మీదుగా "నాట్యమయూరి" బిరుదునూ అందుకున్నారు. "నిప్పులాంటి మనిషి (ఎన్టీఆర్), ఇది కథ కాదు (చిరంజీవి - కమల్ హాసన్), కిలాడి బుల్లోడు (శోభన్ బాబు), ఒక నారి వంద తుపాకులు (విజయ లలిత), చందన (హీరోగా రంగనాద్ మొదటి చిత్రం),, ప్రియబాంధవి (శారద), స్త్రీ (కృష్ణంరాజు), శభాష్ పాపన్న (జగ్గయ్య), చిన్నికృష్ణుడు" (జంధ్యాల - ఘట్టమనేని రమేష్ బాబు) తదితర చిత్రాలు విజయభాను పేరు ఆరోజుల్లో మారుమ్రోగేలా చేశాయి!!

విజయభాను గురించి... అమెరికలోనే స్థిరపడిన ఆమె సోదరి "కలైమామణి డా. సిందూరి జయసింఘే" మాట్లాడుతూ... "మా అక్క నిజంగా ఒక దేవత. ఒక పోరాట శక్తి. ఎన్నో కుటుంబాలకు ఆమె జీవనజ్యోతి. ఎందరికో ఆదర్శమూర్తి. ఆమెకు నివాళిగా... అత్యంత స్ఫూర్తిదాయకమైన ఆమె జీవితంపై ఒక పుస్తకం తీసుకురావాలని మేము సంకల్పించాం. జయప్రదగారు మా అక్కకు చాలా సన్నిహితురాలు. చెన్నైలో నిర్వహించిన మా అక్క "దశదినకర్మ"కు కూడా వారు హాజరయ్యారు. మా అక్క ప్రేరణతోనే నేనూ అమెరికా వచ్చి, ఇక్కడే స్థిరపడి... నేను కూడా డాన్స్ ఇనిస్టిట్యూట్ నడుపుతున్నాను. అక్కతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకున్నవారందర్నీ కలిసి... అక్క పుస్తకాన్ని వీలైనంత సమగ్రంగా తీసుకు రావాలని భావిస్తున్నాం" అన్నారు!!









గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను హైలీ యాంటిసిపేటెడ్ 'అఖండ 2: తాండవం' కోసం నాల్గవ సారి కొలాబరేట్ అయ్యారు. ఈ హై-ఆక్టేన్ సీక్వెల్ కథ, స్కేల్, నిర్మాణం, సాంకేతిక నైపుణ్యం.. ప్రతి అంశంలో అఖండను మించి ఉంటుదని హామీ ఇస్తోంది. ప్రతిష్టాత్మకమైన 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై నిర్మాతలు రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట అత్యంత భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఎం. తేజస్విని నందమూరి సగర్వంగా సమర్పిస్తున్నారు. బాలకృష్ణ పుట్టినరోజు(జూన్ 10) పురస్కరించుకొని 'అఖండ 2: తాండవం' సెన్సేషనల్ టీజర్ ని రిలీజ్ చేశారు మేకర్స్. టీజర్ అదిరిపోయింది. ఈ టీజర్ తో బాలయ్యకు బెస్ట్ బర్త్ డే గిఫ్ట్ అందించింది అఖండ 2 టీం.

ఈ టీజర్‌లో అద్భుతమైన ఎలిమెంట్ ఫెరోషియస్, డివైన్ తో కూడిన బాలకృష్ణ సెన్సేషనల్ లుక్. ఇది పాత్రకు పర్ఫెక్ట్ యాప్ట్ అయ్యింది. బాలకృష్ణను అందరికంటే అద్భుతంగా ప్రెజంట్ చేయగలరని బోయపాటి మరోసారి నిరూపించారు.

టీజర్ లో త్రిశూలం నంది, మంచుతో కప్పబడిన కైలాసం నేపథ్యం మెస్మరైజ్ చేశాయి. ఇది పాత్ర వెనుక ఉన్న రీసెర్చ్, సినిమా ఇతివృత్తాన్ని ప్రజెంట్ చేశాయి. బాలకృష్ణ ఫెరోషియస్ యాక్షన్ గూస్ బంప్స్ తెప్పించింది.

"నా శివుడి అనుమతి లేనిదే ఆ యముడైన కన్నెత్తి చూడడు. నువ్వు చూస్తావా.. అమాయకుల ప్రాణాలు తీస్తావా 'అంటూ అఘోర పాత్రలో బాలయ్య చెప్పిన పవర్ ఫుల్ డైలాగ్ మెస్మరైజ్ చేసింది.

రౌడీలని పక్కకు విసిరే సన్నివేశాలు, త్రిశూలం షాట్ మైండ్ బ్లోయింగ్ గా వున్నాయి. యాక్షన్ కొరియోగ్రాఫర్లు రామ్-లక్ష్మణ్ బాలకృష్ణ మాస్ అప్పీల్‌ను అద్భుతంగా ప్రజెంట్ చేశారు.

బాలకృష్ణ చెప్పిన డైలాగులు పవర్ ఫుల్ గా అద్భుతంగా వున్నాయి.

థమన్ నేపథ్య సంగీతంన నెక్స్ట్ లెవల్ లో వుంది. బాలకృష్ణ చిత్రానికి సంగీతం



శ్రీలంకకు చెందిన జాక్విలిన్ ఫెర్నాండెజ్ మోడల్‌గా రాణించి.. బాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చింది. 2009లో అల్లావుద్దీన్ మూవీతో వెండితెరపై మెరిసింది. ఆ తరువాత మర్డర్ 2, రేస్ 2, హౌస్ ఫుల్ 2 సినిమాలతో మంచి క్రేజ్ సంపాదించుకుంది. ఓ వైపు హీరోయిన్‌గా సూపర్ హిట్స్ అందుకుంటూనే.. మరోవైపు ఐటం సాంగ్స్‌తో అలరించింది ఈ భామ. తెలుగులో ప్రభాస్ సాహో సినిమాలో ఐటెం సాంగ్‌తో తెలుగు ప్రేక్షకులను అలరించింది.  పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు మూవీలోనూ ఈ శ్రీలంక బ్యూటీకి మొదట ఛాన్స్ దక్కిందట. అయితే అనుకోని కారణాలతో ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నట్లు తెలుస్తోంది. 2009లో వచ్చిన 'అలాదిన్' చిత్రంతో బాలీవుడ్ ప్రవేశం చేసింది. ఆ తర్వాత హౌస్ ఫుల్ 2, రేస్ 2 చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. అనంతరం చేసిన కిక్, విక్రాంత్ రోనా, హౌస్ ఫుల్ 3, జూడ్వా2 చిత్రాలు ఆమెకు మంచి పేరు తీసుకొచ్చాయి.  ఈమె మూవీస్ తోపాటు ప్రముఖ డ్యాన్స్ రియాల్టీ షో 'ఝలక్ దిఖ్లా జా' (2016-2017) తొమ్మిదవ సీజన్‌లో జడ్జిగా వ్యవహారించింది.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జూన్ 13 2025





ట్రెడిషనల్ లుక్‌లో నభా నటేశ్ మెరిసిపోయింది. సోషల్ మీడియాలో షేర్ చేసిన లేటెస్ట్ ఫొటోషూట్‌లో ఆమె బంగారు రంగు చీర, ఎర్ర మెరూన్ బ్లౌజ్‌తో చక్కగా అలరిస్తోంది. అరుణోదయ కాంతుల్లో సన్నివేశాలుగా కనిపించే ఈ ఫొటోలు ఇప్పుడు అభిమానుల మనసులను గెలుచుకుంటున్నాయి. రెట్రో టచ్‌తో మిళితమైన ఈ లుక్‌తో నభా అందాలను కొత్తగా ఆవిష్కరించింది. ఓ గది మూలలో కూర్చుని పుస్తకం చదివే ఫోటో, మరోక ఫోటోలో బెడ్ పక్కన మెల్లగా తలవంచిన స్టైల్%ొ% ఇలా ప్రతి క్షణాన్ని ఒక సంగీత తరంగంలా రూపొందించింది నభా. ఈ ఫొటోలు ఫోటోగ్రాఫీ పరంగానూ, స్టైలింగ్ పరంగానూ కొత్తగా అనిపిస్తున్నాయి. అంతేకాదు, ఈ లుక్‌కి బ్యాగ్‌గ్రౌండ్‌లో ప్లే అయిన ఏఆర్ రెహ్మాన్ సంగీతం కలవలిసి మరింత మాయాజాలంగా చేసింది.  నభా నటేశ్ తెలుగులో ‘ఇస్మార్ట్ శంకర్’ సినిమాతో హిట్ అందుకున్నా, ఆ తరువాత వరుస విజయాల్ని అందుకోలేకపోయింది. ఒకింత గ్యాప్ తర్వాత మళ్లీ ‘స్వయంభు’ సినిమాతో రీ ఎంట్రీ ఇస్తోంది. ‘స్వయంభు’లో నిఖిల్ సరసన యాక్షన్ పీరియాడిక్ డ్రామాలో కనిపించనుంది. ఇక ‘డార్లింగ్’ మూవీకి సంబంధించి ఇప్పటికే గ్లామర్ షాట్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. నభా నటేశ్ నటనపై నమ్మకంతో పాటు, తన ఫిజికల్ లుక్స్‌పైన కూడా బాగా ఫోకస్ పెట్టింది. రెగ్యులర్‌గా జిమ్ చేస్తూ తన ఫిట్‌నెస్‌ను మెయింటైన్ చేస్తోంది. అదే సమయంలో ఫోటోషూట్ల ద్వారా సోషల్ మీడియాలో ఆకర్షణీయమైన ముద్ర వేసుకుంటోంది. తాజాగా వచ్చిన ఈ ట్రెడిషనల్ సిరీస్ కూడా ఆమె ఇమేజ్‌కి కొత్త అర్థం చేకూర్చేలా మారింది. ఈ ఫోటోలపై అభిమానుల నుంచి భారీ స్పందన లభిస్తోంది. ట్రెడిషనల్ లుక్స్‌లోనూ ఎంత అందంగా కనిపించవచ్చో నభా మరోసారి నిరూపించిందంటూ, అభిమానుల నుంచి మెచ్చుకునే కామెంట్స్ వినిపిస్తున్నాయి.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జూన్ 13 2025



తమిళ బ్యూటీ ఐశ్వర్య మీనన్ ఇండస్ట్రీలో అడుగు పెట్టి పదేళ్లు దాటినా అదృష్టం కలిసి రాలేదు. అయితే ఈ పదేళ్ల కాలంలో ఐశ్వర్య మీనన్ చాలానే ప్రయత్నాలు చేసింది. తమిళ్ చిత్రాలతో పాటు మలయాళం, తెలుగు సినిమాల్లోనూ నటించింది. తెలుగులో ఈమె నటించిన స్పై, భజే వాయు వేగమ్ సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. ఆ సినిమాలు బాక్సాఫీస్ వద్ద పెద్దగా ఆకట్టుకోలేకపోయాయి. దాంతో తెలుగులో మళ్లీ ఆఫర్ల కోసం ఈమె వెయిట్ చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం మలయాళంలో ఒక సినిమాను చేస్తుంది. అంతే తప్ప ఆమె నుంచి మరే సినిమాలు కూడా ప్రేక్షకుల ముందుకు వచ్చే పరిస్థితి లేదు. అందాల రీతూ చూడ్డానికి చక్కగా ఉండి, ఎంతో మంది స్టార్ హీరోయిన్స్‌తో పోల్చితే అందం విషయంలో, అభినయం విషయంలో ముందు ఉండే ఐశ్వర్య మీనన్ అదృష్టం కలిసి రాకపోవడంతో అంతగా ఆఫర్లు సొంతం చేసుకోలేకపోతుంది. ఆకట్టుకునే అందం ఉన్నా కూడా ఈమెకు ఇప్పటి వరకు బిగ్ కమర్షియల్ హిట్ పడలేదు. కనుక ఇంకా ఆఫర్ల కోసం వెతుక్కోవాల్సిన పరిస్థితి ఉంది. ముందు ముందు అయినా ఈమెకు నటిగా వరుసగా ఆఫర్లు వస్తాయా అనేది చూడాలి. నటిగా గుర్తింపు దక్కించుకోవడం ప్రయత్నాలు చేస్తున్న ఐశ్వర్య మీనన్ సోషల్ మీడియాలో మాత్రం స్టార్ ఇమేజ్‌ను సొంతం చేసుకుంది. తన అందమైన ఫోటోల కారణంగా రెగ్యులర్‌గా వార్తల్లో నిలుస్తూ ఉంటుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో 3.2 మిలియన్‌ల ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న ఐశ్వర్య మీనన్ రెగ్యులర్‌గా షేర్ చేసే అందమైన ఫోటోలు, వీడియోల కారణంగా వార్తల్లో నిలుస్తూ ఉంటుంది. తాజాగా మరోసారి అందాల ఐశ్వర్యం అనిపించుకునే విధంగా విభిన్నమైన మోడ్రన్ ఔట్ ఫిట్‌తో ఆకట్టుకుంది. సింపుల్ అండ్ స్వీట్ లుక్‌తో పాటు ఆకట్టుకునే అందం తన సొంతం అన్నట్లుగా ముద్దుగుమ్మ సోషల్ మీడియా ద్వారా మెప్పించింది. ఇంతటి అందగత్తె అయినా అదృష్టం కలిసి రాకపోవడంతో ఆఫర్లు అంతగా రావడం లేదు అంటూ కొందరు కామెంట్ చేస్తున్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జూన్ 13 2025


కన్నడ చిత్రసీమలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటీమణులలో ఆకాంక్షశర్మ ఒకరు. సాధారణ నేపథ్యం నుంచి గ్లామర్ ప్రపంచంలోకి అడుగుపెట్టి, తన అంకితభావంతో నటిగా రాణించింది. అయితే, ఇప్పుడు ఆమె తన కెరీర్‌లో గ్లామరస్ పాత్రలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మోడలింగ్‌తో తన వృత్తిని ప్రారంభించిన ఆకాంక్షా, ఆ తర్వాత నటనలోకి అడుగుపెట్టి డిస్కో 82 అనే మ్యూజిక్ వీడియోలో నటించింది. ఆ తర్వాత, ఆమె కొన్ని ఆసక్తికరమైన చిత్రాలలో కనిపించింది, వాటిలో విశ్వక్‌సేన్ సరసన నటించిన లైలా కూడా ఉంది. తన కెరీర్ పొడవునా, ఆకాంక్షా శర్మ తాను ఒక హై ఫ్యాషన్ అర్బన్ డ్రామా లేదా స్టైలిష్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌ను సమర్థవంతంగా పోషించగలదని నిరూపించుకుంది. ఈ నటి ఇన్‌స్టాగ్రామ్‌లో కూడా చాలా యాక్టివ్‌గా ఉంటుంది. ఇటీవల ఆమె కొన్ని ఆసక్తికరమైన చిత్రాలను పంచుకుంది. నసమ్‌ఝ్ సి ఏక్ లడకీ అని ఆమె ఈ చిత్రాలకు క్యాప్షన్ ఇచ్చింది. ఈ ఫొటోలలో ఆమె చాలా ఆధునికంగా కనిపించింది.







తమ పాపులారిటీ కోసం శృతి మించిన అందాల విందు చేస్తున్నారు నేటితరం హీరోయిన్లు. సోషల్ మీడియాలో సెగలు పుట్టిస్తూ ఫాలోయింగ్ పెంచుకుంటున్నారు. ఇదే బాటలో వెళుతూ తన గ్లామర్ తో ఆన్ లైన్ మాధ్యమాలను షేక్ చేస్తోంది షాలినీ పాండే. ఈ క్రమంలోనే తాజాగా అందాల గేట్లు తెరిచేసి ఫోటో షూట్ వదిలింది షాలినీ పాండే. కోటు విప్పేసి కెమెరా ముందు పోజులిచ్చింది. లేలేత ప్రాయాన్ని బయటపెట్టి కుర్రకారులో వేడి పుట్టించింది. దీంతో ఈ పిక్స్ నెట్టింట వైరల్ గా మారాయి. అర్జున్ రెడ్డి సినిమాతో ఓవర్ నైట్ క్రేజ్ కొట్టేసిన షాలినీ పాండే.. తొలి సినిమాతోనే యువత పల్స్ పట్టేసింది. దీంతో ఈ అమ్మడికి నేమ్ ఫేమ్ రెండూ దక్కాయి. అర్జున్ రెడ్డిగా నటించిన విజయ్ దేవరకొండతో ఓవర్ డోస్ రొమాన్స్ చేసి కుర్రకారును ఫిదా చేసింది. ఆ తర్వాత మహానటి లాంటి సినిమాల్లో నటించి మెప్పించింది షాలిని. కానీ సరైన బ్రేక్ మాత్రం రాలేదు. ఆ వెంటనే నియర్ ఎన్టీఆర్ బయోపిక్ లో షావుకారు జానకి పాత్రలో కనిపించింది షాలినీ పాండే. ఈ రోల్ కూడా ఆమెకు పెద్దగా కలిసిరాలేదు. నందమూరి కళ్యాణ్ రామ్ తో 118 సినిమా చేసినా అమ్మడి ఫేట్ మారలేదు. ఆపై ఇద్దరి లోకం ఒకటే, నిశ్శబ్దం వంటి చిత్రాల్లో నటించింది. ప్రస్తుతం సోషల్ మీడియాను షేక్ చేయడమే టార్గెట్ గా పెట్టుకొని తెగ హంగామా చేస్తోంది ఈ ముద్దుగుమ్మ. ఈ ఫొటోస్ చూసి రొమాంటిక్ కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్లు. సూపర్ హాట్ షాలినీ అంటూ మోత మోగిస్తున్నారు. అమ్మడి గ్లామర్ పై పాజిటివ్ గా రియాక్ట్ అవుతున్నారు. అర్జున్ రెడ్డి చిత్రంలో కాస్త బొద్దుగా షాలిని ఇప్పుడు మాత్రం నాజూకుగా తయారైందని ఆమె లేటెస్ట్ లుక్స్ చూస్తుంటే అర్థమవుతోంది. ఎలాగైనా మళ్ళీ సినిమా ఆఫర్స్ తో బిజీ కావాలని.. తన లేలేత అందాలతో గాలం వేస్తోంది ఈ అర్జున్ రెడ్డి భామ. ఆమె అందాల వేడితో నిత్యం షాలిని పేరు జనం నోళ్ళలో నానుతోంది.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జూన్ 13 2025



ఇండియన్ సినీ ఇండస్ట్రీలో సంతోషంలో మునిగిపోయే బ్లాక్ బస్టర్ ప్రకటన వచ్చేసింది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, సెన్సేషనల్ డైరెక్టర్ అట్లీ, ఎంటర్‌టైన్‌మెంట్ రంగంలో దిగ్గజ సంస్థ కళానిధి మారన్‌కు చెందిన సన్ పిక్చర్స్ కాంబోలో పాన్ ఇండియా భారీ ఎంటర్‌టైనర్ రూపొందుతోన్న సంగతి తెలిసిందే. అనౌన్స్‌మెంట్ నుంచే సినిమాపై ఆకాశాన్నంటేలా అంచనాలు ఏర్పడ్డాయి. దీన్ని నెక్ట్స్ లెవల్‌కు తీసుకెళ్లేలా బాలీవుడ్ గ్లామరస్ క్వీన్ దీపికా పదుకొనె కూడా ఈ టీమ్‌తో జాయిన్ కావటం విశేషం. పాన్ ఇండియా లెవల్లో బిగ్గెస్ట్ బడ్జెట్ విజువల్ వండర్ మూవీగా తెరకెక్కబోతున్న ఈ చిత్రం అద్భుతమైన తారాగణంతో ప్రభంజనం సృష్టించబోతోంది. ఈ భారీ కాంబోను తెలియజేసేలా విడుదల చేసిన ఫస్ట్ గ్లింప్స్ వీడియో అభిమానులను, ప్రేక్షకులను మెస్మరైజ్ చేస్తోంది. డైరెక్టర్ అట్లీతో దీపికా పదుకొనె మాట్లాడే సన్నివేశాలతో ప్రారంభమైన ఈ వీడియో ఆమె శక్తివంతమైన పాత్రలోకి మారుతున్న విధానాన్ని చూపించిన తీరు అందరిలో ఉత్కంఠతను రేపుతోంది. హెడ్‌గేర్‌ను ధరించి ఆమె ఫుల్ కాస్ట్యూమ్స్‌తో సెట్లోకి అడుగు పెడుతూ యుద్ధానికి సిద్ధమైంది. మరోసారి క్వీన్ విజయం సాధించనుందనేది దీంతో స్పష్టమవుతోంది.

ఈ చిత్రం కోసం ఇండియన్ సినీ ఇండస్ట్రీని శాసించే నాలుగు శక్తులు ఒక చోటకు చేరుతున్నాయి. వారెవరో కాదు.. ఒకరేమో పుష్ప చిత్రంతో నేషనల్ అవార్డ్ గెలుచుకున్న అల్లుఅర్జున్, జవాన్, తెరి, బిగిల్, మెర్సల్ వంటి బ్లాక్ బస్టర్ చిత్రాలను తెరకెక్కించిన సెనసేషనల్ డైరెక్టర్ అట్లీ, ఇండియన్ మీడియాలో ఎంతో శక్తివంతమైన సన్ నెట్ వర్క్‌తో పాటు ఇప్పుడు ఇండియన్ సినిమాల్లో పవర్‌ఫుల్, వెర్సటైల్ స్టార్స్‌లో ఒకరైన దీపికా పదుకొనె కథానాయికగా జాయిన్ కావటం అనేది సినిమా స్కేల్, ప్రతిష్ట మరో ఎత్తుకు చేరుకుంది. ప్రస్తుతానికి ప్రాజెక్ట్ AA22 x A6 అనే వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతోన్న ఈ చిత్రం భారతీయ సినీ చరిత్రలో ఓ మైలురాయిగా నిలవనుంది. హృదయాన్ని హత్తుకునే భావోద్వేగాలు, రోమాలు నిక్కబొడిచే యాక్షన్ సన్నివేశాలు, గ్రాండ్ విజువల్స్, మన సంస్కృతికి అద్దం పట్టే కథ, గ్లోబల్ లుక్‌తో ప్రేక్షకులను మెప్పించేలా ఉండనుంది.



టాలీవుడ్ కోలీవుడ్ బాలీవుడ్ .. పరిశ్రమ ఏదైనా శ్రీలీల కొంటె చూపులకు దాసోహం అనాల్సిందే! అందానికి అందం, ప్రతిభ ఈ అమ్మడి సొంతం. ముఖ్యంగా డ్యాన్సింగ్ క్వీన్ గా ఓ వెలుగు వెలుగుతున్న శ్రీలీలలో గ్లామ్ యాంగిల్ కూడా ఎప్పుడూ యూత్ లో చర్చకొస్తుంది. ఇక ఫ్యాషన్ సెన్స్ లోను ఈ



తెలుగమ్మాయి తగ్గేదే లే! అంటోంది. ముంబై, దిల్లీ, కోల్‌కతా, బెంగళూరు లాంటి మెట్రో నగరాల నుంచి వచ్చిన చాలా మంది టాప్ మోడల్స్ కి పోటీనిచ్చేంత మ్యాటర్ ఉంది ఈ బ్యూటీలో. గత కొంత కాలంగా శ్రీలీల ఇన్ స్టాలో స్పెషల్ ఫోటోషూట్లతో విరుచుకుపడుతోంది. తాజాగా షేర్ చేసిన ఫోటోషూట్ లో శ్రీలీల సంథింగ్ స్పెషల్ గా కనిపిస్తోంది. సింపుల్ గా నవ్వేస్తూ, హాఫ్ షోల్డర్ ఫ్రాక్‌లో ప్లెజెంట్ గా కనిపిస్తున్న ఈ బ్యూటీ గజిబిజి షూట్ లైఫ్ నుంచి రిలాక్స్ అవుతున్నట్టే కనిపిస్తోంది. ఈ అందాల భామ ప్రస్తుతం అరడజను సినిమాలతో బిజీ బిజీగా ఉంది. జూనియర్స్, మాస్ జాతర, లెనిన్ అనే చిత్రాల్లో నటిస్తోంది. మరోవైపు కార్తీక్ ఆర్యన్ సరసనా ఓ చిత్రంలో శ్రీలీల కథానాయిక. ఇది ఆషిఖీ ఫ్రాంచైజీ నుంచి వస్తున్న సినిమాగా ప్రచారం ఉన్నా, అలాంటిదేమీ లేదని చిత్రబృందం తెలిపింది. పరాశక్తి అనే తమిళ చిత్రంలోను ఈ భామ నటించింది.

నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం జూన్ 13 2025


# 'కుబేర'కు డబ్బింగ్ పూర్తి చేసిన కింగ్ నాగార్జున

సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున, రష్మిక మందన్న, హైలీ యాంటిసిపేటెడ్ పాన్-ఇండియా మూవీ శేఖర్ కమ్ముల 'కుబేర'. అద్భుతమైన తారాగణంతో కుబేర ఇండియన్ సినిమాలో గేమ్-ఛేంజర్‌గా నిలవబోతోంది. కుబేర మూవీ జూన్ 20 న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. తాజాగా కింగ్ నాగార్జున 'కుబేర'కు తన డబ్బింగ్ పూర్తి చేశారు. ఈ సందర్భంగా డబ్బింగ్ స్టూడియోలో నాగార్జున, శేఖర్ కమ్ముల, నిర్మాత పుష్కర్ రామోహన్ కలసి మాట్లాడుతున్న ఫోటోలని మేకర్స్ షేర్ చేశారు. ఇప్పటికే విడుదలైన కుబేర ప్రమోషనల్ కంటెంట్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. పోయిరా మామ, 'ట్రాన్స్ ఆఫ్ కుబేర' చార్ట్ బస్టర్ రెస్పాన్స్ తో మ్యూజిక్ చార్ట్స్ లో టాప్ ట్రెండింగ్ లో వున్నాయి. ప్రమోషనల్ కంటెంట్ తో కుబేర మీద ఉన్న హైప్ నెక్స్ట్ లెవెల్ కి చేరుకుంది.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జూన్ 13 2025

















నేటి దినపత్రిక
# సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం



దేవియాని శర్మ